
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 320 | శుక్రవారం 3 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## రాజధానికి ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇవ్వకుంటే


# భూసేకరణే

- అమరావతి నిర్మాణంలో మరో ముందడుగు
- ఏపీ కేబినెట్ భేటీ.. కీలక అంశాలకు ఆమోదం
- అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం
- హంద్రీ-నీవా ప్రాజెక్టులో అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం
- ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి ఆమోదం
- ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం అసంతృప్తి..

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 3):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ (శుక్రవారం) ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో చర్చించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్‌కు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. జలవనరుల శాఖ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. క్యారవాన్ పర్యాటకంపైనా నిర్ణయం తీసుకుంది. అమృత్ పథకం 2.%ూ% పనులను ఆమోదించింది ఏపీ కేబినెట్.

**అమరావతి నిర్మాణంలో మరో ముందడుగు..**
అలాగే, రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయంతో ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చి.. పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతుల భూముల్లో ప్లాట్‌లు వచ్చిన వారికి ఊరట లభించింది. అటు ప్రభుత్వ భవన సముదాయాల పక్కన ఉండి.. ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వని భూములను కూడా సేకరణ ద్వారా తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది మంత్రి మండలి. ఈ నిర్ణయంతో అమరావతి భూముల విషయంలో పూర్తిస్థాయిలో అడ్డంకులు తొలగిపోయాయి. - మిగతా2లో





## స్వచ్ఛాంధ్ర.. రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులు

**జిల్లా స్థాయిలో 1,257 మంది విజేతలు**
**ఈ నెల 6 న స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రధానం**
**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనీల్ కుమార్ రెడ్డి**

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 3):**
స్వచ్ఛభారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డులను ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేయనున్నట్లు శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. అనీల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లా స్వచ్ఛ జిల్లాగా అవార్డు కు ఎంపికయ్యిందన్నారు. రాష్ట్ర స్థాయిలో 69 మంది, జిల్లా స్థాయిలో 1,257 మంది, మొత్తంగా 1,326 మంది విజేతలకు బహుమతులు - మిగతా2లో




## విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లక ముందే స్పందించండి

### సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 3):**
రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్లక ముందే స్పందించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ లేఖ రాశారు. విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు కొంతకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న విషయాన్ని లేఖలో గుర్తు చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ఈ నెల 15వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని ఇప్పటికే విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నోటీసు ఇచ్చారని, వాటిని పరిగణలోకి తీసుకొని వారితో చర్చించాలని సూచించారు.



## మహిళల భద్రత కోసం 'శక్తి టీమ్' సేవలు భేష్

**సిబ్బందిని అభినందించిన హోం మంత్రి అనిత... డీజీపీ హరీష్ కుమార్ గుప్తతో కలిసి పోలీసుల పనితీరుపై సమీక్ష**

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 3):**
రాష్ట్రంలో మహిళల భద్రత కోసం కఠినంగా వ్యవహరించాలని శక్తి టీం మరింత బలోపేతం చేయాలని సీనియర్ పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని హోం మంత్రి అనిత పోలీస్ అధికారులకు సూచించారు డీజీపీ కార్యాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నత పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో జరిగిన పోలీస్ నియామకాలు, అప్పా గ్రేహౌండ్స్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమీక్ష అనంతరం, హోం మంత్రి టెక్ టవర్‌ను సందర్శించారు. అక్కడ శక్తి టీమ్ కాల్ సెంటర్‌ను పరిశీలించి, వారి సేవలపై సంతప్తి వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం శక్తి టీమ్ చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు. హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేందుకు మహిళల్లో ప్రభుత్వంపై నమ్మకం కలిగే విధంగా పోలీస్ శాఖ పని చేస్తున్నదని అన్నారు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు కమిషనర్లు ఎప్పటికప్పుడు మహిళా కేసులపై సమీక్ష నిర్వహించాలని మహిళల జోలికొస్తే ఎవరిని వదలకండి అని పోలీస్ అధికారులకు సూచించారుఈ సమావేశంలో సీనియర్ పోలీస్ అధికారులు మధుసూదన్ రెడ్డి రవిశంకర్ అయ్యర్ రవి ప్రకాష్ సత్య యేసు బాబు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు






## అమరావతిలో మలేషియా రూ. 10 వేల కోట్ల పెట్టుబడులు

**మంత్రి నారాయణతో మలేషియా ప్రతినిధులు భేటీ**
**నిర్మాణాలను పరిశీలించిన మలేషియా బృందం**



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 3):**
అమరావతిలో రాబోయే ఐదేళ్లలో 6వేల నుంచి 10 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీలు ఆసక్తి కనబరిచాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి మలేషియా బృందం అక్కడి మంత్రి, ఎంపీతో కలిసి అమరావతిలో పర్యటిస్తుంది. పర్యటనలో భాగంగా మలేషియా ప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు...ఆ తర్వాత సచివాలయంలో వారితో భేటీ - మిగతా2లో

# విజయవాడ ఉత్సవ్.. మొదటి ఏడాదే గిన్నిస్ రికార్డ్






**అంకుశం ప్రతినిధివిజయవాడ, అక్టోబర్ 03:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో “సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ” సారథ్యంలో వరల్డ్ బిగ్గెస్ట్ ఫెస్ట్ కార్నివాల్ మొదటి ఏడాదే గిన్నిస్ రికార్డ్ నెలకొల్పింది. విజయదశమి సందర్భంగా విజయవాడలోని ఇందిరగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు వేలమంది కళాకారులతో నిర్వహించిన దసరా కార్నివాల్.. గిన్నిస్ బుక్లో స్థానం సంపాదించింది. అత్యధిక మంది డప్పు కళాకారులు పాల్గొన్న వేడుకగా గుర్తింపు పొందింది. దసరా కార్నివాల్ వాక్లో అమ్మవారి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు కార్నివాల్ ఆద్యంతం తిలకించి, తమ కేరింతలు, చప్పట్లతో కళాకారులను ఉత్సాహపరిచారు. అద్భుత దృశ్యాలను నగరవాసులు తమ చరవాణిల్లో బంధించారు. 40కి పైగా కళా బృందాలు.. 3వేల మందికి పైగా కళాకారులతో మెగా కార్నివాల్ వాక్ ఆకట్టుకుంది. కార్నివాల్ కార్యక్రమానికి సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించగా.. ఏపీ క్రియేటివ్, కల్చరల్ కమిటీ ఛైర్పర్సన్ తేజస్వి ఒక్కో కళారూపం ప్రత్యేకతను వివరించారు. సీఎం చంద్రబాబు.. కార్నివాల్ ను ఆసక్తిగా వీక్షించారు. కళాకారులకు అభివాదం చేస్తూ వారిని ఉత్సాహ పరిచారు. విజయవాడ ఉత్సవ్ కార్నివాల్ వాక్ వేడుకలలో లార్జెస్ట్ డప్పు ఆర్టిస్ట్ ర్యాలీగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం విజయవాడ నగరానికే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. అడ్జుడికేటర్ ఫర్ ది గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ స్వపిణి దంగిరికర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ సభ్యులకు అందజేశారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో బందర్ రోడ్డు అంతా ఉత్సవ వాతావరణం నెలకొంది..భవిష్యత్తులో అమరావతికి మణిహారంగా విజయవాడ ఉత్సవం ఉండబోతుంది ప్రజల్లో విశ్వాసం నింపింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారం, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఏడాది విజయవాడ ఉత్సవ్ నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, బోడే ప్రసాద్, వెనిగండ్ల ప్రసాద్, వర్ల రాజకుమార్, కొలికపూడి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, క్రీడాకారిణి పీవీ సిందు, టూరిజం సెక్రటరీ అజేయ్ జైన్ ఐఏఎస్, కలెక్టర్ లక్ష్మీశా, వి.ఎం.సి కమిషనర్ ధ్యానచంద్ర, కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్ బాబు, సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ప్రెసిడెంట్ ముత్తవరపు మురళీ కృష్ణ, అనిల్ సుంకర, కల్చరల్ కమిషనర్ పొడపాటి తేజస్వీని, సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సభ్యులు కె.వి.ఎస్. ప్రకాష్, సురేష్ గుమ్మడి, దండమూడి శ్రీనివాస్, అడ్జుడికేటర్ ఫర్ ది గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ స్వప్నీల్ దంగరికర్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలు కన్న రాజ్యాన్ని చూస్తున్నాం..

- అనంతపురం నగరంలో ఘనంగా గాంధీజీ 156వ జయంతి వేడుకలు
- గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ పార్థసారథి, వెంకటశివుడు యాదవ్






**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 3:** గత 15 నెలలుగా గాంధీజీ కలలు కన్న రాజ్యాన్ని మనం చూస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో మహాత్మా గాంధీజీ 156వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ టౌన్ లోని గాంధీజీ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో హిందూపురం ఎంపీ పార్థసారథి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అధికారులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చని గాంధీజీ నిరూపించారన్నారు. ఏకంగా బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి స్వాతంత్రాన్ని తీసుకొచ్చారన్నారు. గాంధీజీ జయంతి అంటే దేశానికి ఒక పండుగ అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో అరాచక, దౌర్జన్య పాలన సాగిందన్నారు. ఇప్పుడు 15 నెలలుగా శాంతియుత స్వేచ్ఛాయిత పాలన అంటే ఏంటో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్నారన్నారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని.. 2047కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన గాంధీ జయంతి, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అన్నారు. ప్రపంచంలోనే మన దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక దేశంగా విరాజిల్లుతోందన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఎన్డీఏ పాలన సాగుతోందని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో ప్రధానమంత్రి, సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. వారి ఆధ్వర్యంలో దేశం, రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు..

## ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఐదుగురు పందలపాక విద్యార్థులు ఎంపిక




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 03:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎస్ జి ఎఫ్. క్రీడా పోటీలకు ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు గత నెల 22న గొల్లల మామిడాడ లో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడ ఎంపికలలో అండర్ 19 బాలికల టీం కి పైన గీత రమ్యశ్రీ 24న కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ నందు నిర్వహించిన అండర్-19 హ్యాండ్ బాల్ క్రీడలకు రాయి రూప , గొలుగూరి శ్రావ్య రెడ్డి కోకో విభాగంలో వైరాల సుస్మిత, గొల్లవిల్లి క్రాంతి ఎంపికయ్యారని ప్రథమ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి తెలిపారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పందలపాక ఉన్నత పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపిక అభినందించదగ్గ విషయమని శ్రీనివాసరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు యువ రాజారెడ్డి ని ఎంపికైన విద్యార్థులను అభినందించారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు పిజిటి నాగబాబు వీరభద్రరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు

## ప్రాణదాతలుగా నిలుస్తున్న రాంబాబు యువసేన సభ్యులు-మాజీ ఎమ్మెల్యే సత్తి





- మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా రక్తదాన శిబిరం ప్రారంభం
- రాంబాబు యువసేన ఆధ్వర్యంలో 15 ఏళ్లుగా నిరంతర రక్తదాన సేవలు
- 15 ఏళ్లలో 3 వేల యూనిట్లకుపైగా రక్త సేకరణ
- 2 వేల మంది రక్తదాతలతో అనపర్తి బ్లడ్ డోనర్స్ యాప్ ప్రత్యేకత
- సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్యే పిలుపు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 03:** అనపర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) జన్మదినోత్సవం సందర్భంగా, అనపర్తి ఎస్.ఎన్.ఆర్. ఫంక్షన్ హాల్లో రాంబాబు యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన 15వ రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగా రాంబాబు యువసేన ప్రతీ ఏటా రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అంతేకాదు ప్రత్యేకంగా అనపర్తి బ్లడ్ డోనర్స్ యాప్ రూపకల్పన చేసి, దానివల్ల నిరంతరం రక్తదానం చేయించడం ఒక గొప్ప కార్యక్రమం. ఆపదలో ఉన్నవారికి రక్తం అందించడం ద్వారా ప్రాణదాతలుగా నిలవాలని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ..

ఇప్పటి వరకు రాంబాబు యువసేన ఆధ్వర్యంలో 15 రక్తదాన శిబిరాలు నిర్వహించాం. దాదాపు 3 వేలకు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించాం. అనపర్తి బ్లడ్ డోనర్స్ యాప్ ద్వారా 2 వేల మంది దాతలు నిరంతరం సహకరిస్తున్నారు అని తెలిపారు. ఈ శిబిరంలో 62 మంది రక్తదానం చెయ్యగా రాజమహేంద్రవరానికి చెందిన సంజీవని వాలంటరీ బ్లడ్ బ్యాంక్ బృందం రక్త సేకరణ చేసింది. ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నేషనల్ వెంకట్ రెడ్డి, నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, దొరబాబు, మిలట్రీ రెడ్డి , పోతుల ప్రసాద్ రెడ్డి(బుజ్జి), గంగరాజు, కొండేటి భీమేష్, తిరగటి శివ, ఇబ్రహీం, నందికొల్ల రవికుమార్, కళ్యాణ్ రెడ్డి, పడాల సత్యనారాయణ రెడ్డి (బాబ్జి) తదితరులు రాంబాబు యువసేన సభ్యులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొట్లూరు లో గంగమ్మ అమ్మవారి ఊరేగింపు!



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 3:** ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం లో దసరా వేడుకలు ముగింపు సందర్భంగా గంగమ్మ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం పూజారి శ్రీ రాములు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. తొమ్మిది రోజులు ఈ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఊరేగింపు లో పలువురు గంగమ్మ భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షులు బొల్లా ను ఘనంగా సన్మానించిన షంషూర్, టిడిపి ముస్లీం శ్రేణులు



**కనిగిరి అక్టోబర్ 3 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావును శుక్రవారం పామూరు పట్టణంలోని బాలే రంతు నివాసంలో పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లీం శ్రేణులు షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్, పామూరు పట్టణ టిడిపి యూనిట్ ఇంచార్జ్ షేక్ గౌస్ బాషా, హాస్పిటల్ డైరెక్టర్ మోబినా మౌలాలి, స్వయంకృషి సేవా సంస్థ వ్యవస్థాపకులు షేక్ నాయబ్ రసూల్, బూత్ ఇంచార్జ్ సలాం ఖాజా మొహిద్దిన్, సింగనపల్లి హాజీ మస్తాన్, కోడి గుంపుల నాయబ్ రసూల్, కావేరి రసూల్, డివి పాలెం చిన్న హజరత్, బొల్లా నరసింహారావును ఘనంగా దుశ్యాలవతో సత్కరించి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు, అంచూరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 03 :** అనంతపురం జిల్లా లోఅనంతపురం నగరంలోని మార్కెట్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. శుక్రవారం మార్కెట్ యార్డ్ లో ముఖ్యముగా పండ్ల మార్కెట్ యార్డులో ఉన్న ఈనామ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఈనామ్ ద్వారా జరుగుతున్న చీనికాయల క్రయవిక్రయములు మరియు ఉపయోగముల గురించి విచారించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చీనికాయల వ్యాపారస్తులతో మాట్లాడుతూ చీనికాయల సీజనులో ఒక రోజుకు 1,500 నుండి 2,000 టన్నులు మార్కెట్ యార్డుకు వస్తున్నాయని తెలుసుకున్నారు. వచ్చే సీజన్లో రైతులు మరియు వ్యాపారస్తులతో చర్చలు జరిపి కనీసం 200 టన్నుల చీనికాయలను ఇతర దేశాలకు ఎగుమతి చేయుటకు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మిగిలివున్న కవర్ షెడ్డు భాగమును పూర్తి చేయాలని మరియు పాత గోదాములను కవర్ షెడ్డులుగా మార్చాలని వ్యాపారస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ & సెలక్షన్ గ్రేడు సెక్రటరీ (FAC) పి. రాఘవేంద్ర కుమార్, డిఈ మార్కెటింగ్ పి.రఘునాథ్, సెక్రటరీ గ్రేడు- 2 కె.రూపకుమార్, పండ్ల వ్యాపారస్థులు మరియు మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## “ఖాదీ సంత” స్టాల్స్ ను సందర్శించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్,ఎమ్మెల్యే నల్లమిల్లి, ఎమ్మెల్సీ సోము






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 03:** రాజమహేంద్రవరం సుబ్రహ్మణ్యం మైదానంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు సేవా పక్షోత్సవాలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన “ఖాదీ సంత” ( అక్టోబర్ 2-3 తేదీలలో) స్టాల్స్ ను సందర్శించి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ కి అనపర్తి నియోజకవర్గంలో చేనేత సొసైటీ లలో తయారైన చేనేత వస్త్రాలను బహుకరించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు తపన చౌదరి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర,తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వర్షాల మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు ఎక్స్ గ్రేషియా

- దెబ్బతిన్న రహదారులను వెంటనే పునరుద్ధరించాలి
- సీఎం చంద్రబాబు కలెక్టర్లకు ఆదేశాలు జారీ
- టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 3):** భారీ వర్షాల కారణంగా మృతి చెందిన కుటుంబాలకు రూ.4 లక్షలు ఎక్స్ గ్రేషియా చొప్పున వెంటనే మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లను ఆదేశించారు. అదేవిధంగా భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదుల ఉప్పొంగిన నేపథ్యంలో శ్రీకాకుళం, మన్యం, విజయనగరం కలెక్టర్లు, ఎస్పీలతో హెూం మంత్రి అనిత శుక్రవారం సమీక్షించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్ గా ఉండాలని ఆదేశం. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి. వంశధార, నాగావళి నది లోతట్టు ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని ఆదేశం. విపత్తుల సమాచారం, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలి.

# విజయవాడ ఉత్సవ్ తో - అమరావతికి ప్రత్యేక గుర్తింపు

**- ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి.**

**అంకుశం ప్రతినిధి విజయవాడ, అక్టోబర్ 03:** అపూర్వమైన సాంస్కృతిక వేదికగా నిలిచిన విజయవాడ దసరా కార్నివాల్ అద్భుత విజయాన్ని సాధించింది. విజయవాడ ఉత్సవ్ కర్త, కర్మ, క్రియ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎంపీ కేశినేని శివనాథ్ అభివర్ణించారు. గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వేదికపై గురువారం రాత్రి జరిగిన విజయవాడ ఉత్సవ్ ముగింపు వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, శ్రీరాం రాజగోపాల్, తంగిరాల సౌమ్య, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ప్రెసిడెంట్ ముత్తవరపు మురళీ కృష్ణ, స్వచ్చాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కల్చరల్ డిపార్ట్మెంట్ కమిషనర్ పొడపాటి తేజస్వీని, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, వేగా జువెల్లర్స్ నవీన్ కుమార్ వనమాలతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఎన్నో ఫెస్టివల్స్ నిర్వహించి నగరాన్ని వైబ్రెంట్‌గా తీర్చిదిద్దారని, అదే స్ఫూర్తితో విజయవాడను ప్రపంచ సాంస్కృతిక పటంలో నిలబెట్టాలని సంకల్పించామని ఎంపీ పేర్కొన్నారు. భవిష్యత్తులో అమరావతికి మణిహారంగా విజయవాడ ఉత్సవ్ నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గత పదకొండు రోజులుగా నాలుగు వేదికలపై కళాకారులను ప్రోత్సహించి సత్కరించడం ద్వారా సాంప్రదాయం, ఆధునికతల కలయికగా ఉత్సవం కొనసాగిందని తెలిపారు. 5 వేదికలపై 280 కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని, ప్రాచీన కళలకు ప్రాధాన్యం ఇచ్చి, అంతరించిపోతున్న జానపద కళారూపాలను మళ్లీ ప్రజలకు పరిచయం చేశామని ఆయన గుర్తుచేశారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన కళాకారుల ప్రతిభను నగరవాసులు ఎంతో గౌరవంగా ఆదరించారని ఎంపీ అన్నారు. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్సవం ఆరంభమై, ఏపీ టూరిజం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విజయవాడ ఉత్సవ్ విజయవంతంగా కొనసాగిందని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు.




# మొక్కలు నాటుదాం- పచ్చని పుట్టపర్తిని నిర్మిద్దాం.

**- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్**

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి -అక్టోబర్,2:-** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజలు యువతవనం మనం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం- పచ్చని పుట్టపర్తిని నిర్మిద్దాం మని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం సోషల్ ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద వనం మనం కార్యక్రమంలో భాగంగా సహస్ర మొక్కల పంపిణీ/ మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లా లో వనం మనం కార్యక్రమం చేపడుతున్నామని, జిల్లా అధికారులు మరియు ప్రభుత్వ సంస్థలు, ప్రజలు వారి వారి పరిధిలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిందిగా తెలిపారు. తద్వారా జిల్లాలోని గ్రీన్ కవర్ను ఫారెస్ట్ పాలసీ ప్రకారం 33% మాత్రమే కాకుండా జిల్లాలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు 50 శాతం గ్రీన్ కవర్ను సాధించే దిశలో ఉండాలన్నారు. ఇందులో భాగంగా జిల్లా సామాజిక వనవిభాగం వారి సిబ్బందితో ప్రజలకి అవగాహన కల్పిస్తూ వారి వద్ద ఉన్న 15 లక్షల మొక్కలలో ఉన్న నీడ నిచ్చే మొక్కలు, పండ్లను ఇచ్చే మొక్కలు, ఔషధ మొక్కలు, దేవత వృక్షాలను కావలసిన చెట్లను సంబంధిత అధికారుల ద్వారా గాని, మీరు నేరుగా అయినా గాని, మీ యొక్క ఆధార్ కార్డులను అడ్రస్సు మరియు వివరాలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నర్సరీ ఎందు ఇచ్చి మొక్కలను పొందవచ్చునని అన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ లు కూడా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, టిడిపి నేత ఆదినారాయణ, అటవీ శాఖ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలోసామాన్య భక్తులకు పెద్దపీట

**- భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం**

**- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి**

**- మాడ వీధుల్లోని గ్యాలరీలలో షెల్టర్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాల పరిశీలన**

**- టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్**

**అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్3:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకి తిరుమలలో అధిక ప్రాధాన్యత ఇచ్చామని శ్రీవారి దర్శనార్థం విచ్చేసే సామాన్య భక్తులకు మరింత మెరుగ్గా శ్రీవారి దర్శనం, వసతి, అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గౌ.ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తనకు రెండవసారి శ్రీవారి సన్నిధిలో ఈవోగా అవకాశం ఇవ్వడం తన అదృష్టం అన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారి వాహన సేవలు దర్శించుకున్నారన్నారు. భక్తులకు టిటిడి అందించిన అన్న ప్రసాదాలు, రవాణా, పారిశుద్ధ్యం, భద్రత, శ్రీవారి సేవకుల సేవలు, తదితర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా గరుడసేవ నాడు ఉదయం ఎండ తీవ్రత, మధ్యాహ్నం మూడు సార్లు వర్షం పడిందన్నారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడగా, వారి విజ్ఞప్తి మేరకు నాలుగు మాడ వీధిలోని గ్యాలరీలలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా షెల్టర్లు ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ, సిఈ సత్యనారాయణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# దసరా కాంతుల్లో విజయవాడ ఉత్సవ్ - ప్రజల ఐక్యతకు ప్రతీక.





**- గొల్లపూడి వేదికపై సీఎం చంద్రబాబు సందేశం - అమరావతి ఆశయాలకు కొత్త ఊపు. సీఎం చంద్రబాబు.**

**- విజయవాడ ఉత్సవ్‌తో సంస్కృతి పునరుజ్జీవం. సీఎం చంద్రబాబు.**

**అంకుశం ప్రతినిధి విజయవాడ అక్టోబర్ 03:** విజయవాడ ఉత్సవ్, అమరావతికి మణిహారంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దసరా సంబరాల్లో భాగంగా గురువారం సాయంత్రం విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడిలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పో గ్రౌండ్స్‌ను సీఎం సందర్శించారు. ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రోబో వంటశాలను పరిశీలించిన సీఎం, ఏఐ సహకారంతో వండిన చిల్లీ పన్నీర్ వంటకంను రుచి చూసి బాగుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించిన ఆయన, ఆర్గానిక్ వ్యవసాయం పై మరింత దృష్టి సారించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. విజయవాడ గొల్లపూడి ఎక్స్‌పో గ్రౌండ్స్‌లో దసరా సంబరాల్లో భాగంగా జరిగిన "విజయవాడ ఉత్సవ్" 11 రోజులపాటు అద్భుతంగా నిర్వహించిన ఉత్సవాన్ని విజయవంతం చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ నిర్వాహక బృందాన్ని సీఎం చంద్రబాబు అభినందించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఏడాదిన్నర కిందటి వరకు రాష్ట్ర ప్రజల ముఖాల్లో ఆనందం కనిపించలేదని, ఆ సమయంలో భయం, దాడులు, ఆవేదనే రాజ్యమేలాయని గుర్తు చేశారు. అయితే కూటమి %శ్రీ%అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రజల ముఖాల్లో స్వేచ్ఛా వాతావరణం, సంతోషం తిరిగి కనిపించిందని ఆయన తెలిపారు. పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి మంచి పరిపాలన అందిస్తామన్న హామీపై విశ్వాసం ఉంచి ప్రజలు కూటమికి రికార్డు స్థాయి విజయాన్ని అందించారని ఆయన అన్నారు.
మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రజలు ఆనందంగా వినియోగిస్తున్నారని, విజయవాడ దుర్గమ్మ దర్శనానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారని తెలిపారు. "సూపర్ సిక్స్" విజయాన్ని ప్రజలే సాధించారని చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకుండా గత పాలకులు ప్రజలతో అన్యాయం చేశారని విమర్శించారు. "దుర్గమ్మ ఆశీస్సులు, కృష్ణమ్మ కరుణతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణాన్ని తిరిగి ట్రాక్‌లో పెట్టామని, "మూడేళ్లలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారు తిరిగి ఇక్కడే స్థిరపడతారు" అని చెప్పారు. ఎన్టీఆర్, అక్కినేని, ఘంటశాల లాంటి మహానుభావులు ఈ ప్రాంతం నుంచే వెలసారని చంద్రబాబు గుర్తు చేశారు. "అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు మానసిక ఆనందం కూడా అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. కనుమరుగవుతున్న కళలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

11 రోజులపాటు జరిగిన ఉత్సవంలో 280కిపైగా ఈవెంట్లు నిర్వహించగా, దాదాపు 2.50 లక్షల మంది వీక్షించారని తెలిపారు. హెలీ రైడింగ్, సాహస క్రీడలు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయని, రోబోటిక్ కిచెన్ ద్వారా విజయవాడ పారిశ్రామికవేత్తల ప్రతిభను ప్రదర్శించారని ఆయన అభినందించారు. మహాత్మా గాంధీ రోడ్డుపై నిర్వహించిన సాంస్కృతిక కవాతు, డప్పు కళాకారుల గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. గరగలు, కొమ్ముకోయ, తప్పెటగుళ్లు, కర్రసాము, బుట్టబొమ్మలు, భేతాళసెట్టు, నాసిక్ డోల్ వంటి ప్రజా కళారూపాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించాయని ఆయన అన్నారు.

## సామాన్యులకు అండగా ప్రజాదర్బార్-కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 03:** సామాన్యులకు అండగా ఉండేలా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని తీర్చిదిద్దామని, ఎవరైనా వచ్చి తమ సమస్యలపై ఇక్కడ వినతులు సమర్పించవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సుమారు 132 మంది తమ వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణరెడ్డి,గుత్తుల రాంబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ జేఈఓ వెంకయ్యచౌదరికి ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ

**- బెల్లంకొండ వారిపాలెంలో చలమయ్యకు ఘనంగా నివాళులు**



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 3:** టీటీడీ జేఈఓ వెంకయ్యచౌదరిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరామర్శించారు. వెంకయ్య చౌదరి తండ్రి చిరుమామిళ్ల చలమయ్య చౌదరి సెప్టెంబర్ 29న అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే దగ్గుపాటి పల్నాడు జిల్లా, మాచర్ల మండలం బెల్లంకొండవారి పాలెం గ్రామానికి వెళ్లారు. అక్కడ చలమయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వెంకయ్య చౌదరిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చలమయ్య మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జీవితాంతం విలువలతో, నమ్మిన దానికి కట్టుబడి ఉండి చలమయ్య అందరికీ స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## శ్రీధరణి విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 03:** రంగంపేటలోని డాక్టర్ రామరాజు ఆధ్వర్యంలో శ్రీధరణి హాస్పిటల్ తరపున ఏర్పాటు చేసిన శ్రీధరణి విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లినిక్ ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంగంపేట మండల పార్టీ కన్వీనర్ నల్లా శ్రీనివాస్, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, జడ్పీటీసీ పేపకాయల రాంబాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు లంక చంద్రన్న, నాయకులు పాలాటి నాగేశ్వరరావు, సర్పంచ్ గవరసాని రాజు, ఎంపీటీసీ సభ్యులు సుంకర అప్పారావు, గ్రామ కమిటీ కన్వీనర్ గవరసాని వెంకటరమణ, సిరిగిన వెంకటేష్, సోమిశెట్టి వీరబాబు, గుగ్గిల వెంకటేశ్వర్లు, సెనగశెట్టి వెంకటకృష్ణ, సుంకర సూర్యచంద్ర, బొట్ట కన్నారావు, చంద్రమల్ల వాడపల్లి, సరుగోళ్ళు ప్రకాశ్, సరుగోళ్ళు నాగేశ్వరరావు, పేపకాయల దుర్గాప్రసాద్, మణికంఠ, అరవింద్, తదితరులు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషకాహారంతో నిండు ఆరోగ్యం

**-ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న**



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 3:** ప్రతి రోజూ సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న తెలిపారు. పాలచెర్ల, బోగినేపల్లి గ్రామాల్లో శుక్రవారం పోషణ మాసోత్సవాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల్లో రక్తహీనత నివారణ, పిల్లల సరైన వృద్ధిని పొందాలంటే విటమిన్లతో కూడిన ఆకు కూరలు, కాయగూరలతోపాటు ప్రతి రోజూ ఒక కోడి గుడ్డు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామేశ్వరి, మంజుల, వరలక్ష్మి, శ్రీదేవి, ఆయాలు పాల్గొన్నారు.

## 301 చెరువులకు నీరందించేందుకు ప్రణాళిక తయారు చేయాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 03 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గల 301 చెరువులకు నీరందించేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 301 చెరువులను నీటితో నింపాలని, ఆయా గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు పెరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారని, అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ (రిపేర్, రెన్నోవేషన్ అండ్ రెస్టోరేషన్) కింద పూర్తిస్థాయిలో ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయాలని, దీని కింద జిల్లాలో 301 చెరువులు ఉండగా, 114 చెరువులకు ప్రతిపాదనలు తయారు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 28 పూర్తి అయ్యాయని, మిగిలిన వాటికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, హెచ్.ఎల్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, పీఏబీఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఈ రాము, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.